**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**జాతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 09.08.2024** **సమయం 12.30 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. స్వాతంత్ర్య పోరాటానికి క్విట్ ఇండియా ఉద్యమం ఎంతగానో స్ఫూర్తినిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు క్విట్ ఇండియా వార్షికోత్సవం సందర్భంగా సమరయోధులకు ప్రధాని శ్రద్ధాంజలి ఘటించారు.
2. ప్రజల్లో దేశభక్తి భావన పెంపొందించేందుకు ఈరోజు నుంచి 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం చేపడతారు.
3. పారిస్ ఒలింపిక్స్ లో జావిలిన్ త్రోలో రజత పతకం సాధించిన నీరజ్ చోప్రాను, హాకీలో కాంస్య పతకాన్ని సాధించిన హాకి జట్టును లోక్ సభ ఈరోజు అభినందించింది.
4. రెండు రోజుల న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు అక్లాండ్ లో భారతీయులతో ఇష్టాగోష్ఠి కార్యక్రమం లో పాల్గొంటారు.

--------------

## FUR REV. PM-QUIT INDIA

ఈరోజు క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మాగాంధీ నేతృత్వంలో సాగిన పోరాటంలో పాల్గొన్న యోధులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. స్వాతంత్ర్య పోరాటానికి క్విట్ ఇండియా ఉద్యమం ఎంతగానో ఊపునిచ్చిందని ప్రధానమంత్రి సామాజికమాధ్యమంలో అభివర్ణించారు. సామ్రాజ్యవాదుల నుండి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు సాగిన ఉద్యమాలపై ప్రధానమంత్రి ఈ సందర్భంగా విడుదల చేసిన వీడియో సందేశంలో తమ ఆలోచనలు వెల్లడించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఈనాడు దేశం అవినీతి, వంశపారంపర్య, బుజ్జగింపు రాజకీయాలకు వ్యతిరేకంగా గొంతు విప్పుతున్నట్టు మోదీ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివర్ణ పతాకాన్ని చేతబూనిన తమ ఛాయా చిత్రాన్ని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమంలో పొందుపరిచారు. మహాఉద్యమాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఇంటిపైన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని ప్రజలను కోరారు. అందరూ ప్రొఫైల్ పిక్చర్ ను ఆ విధంగా మార్చాలని, సెల్ఫీలను కూడా త్రివర్ణ రూపంలో హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ లో షేర్ చేయాలి నరేంద్ర మోదీ కోరారు.(NSD)

--------------

## HAR GHAR TIRANGA

ప్రజల్లో దేశభక్తి భావన పెంపొందించేందుకు నేటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం చేపడతారు. ఇళ్ళపైన త్రివర్ణ పతాకాలు ఎగురవేయాలని, త్రివర్ణ పతాకంతో సెల్ఫీ తీసుకుని హర్ ఘర్ తిరంగా వెబ్ సైట్ లో పొందుపరచాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ ప్రజలను కోరారు. 2022లో స్వాతంత్ర్య అమృతోత్సవ సందర్భంలో హర్ ఘర్ తిరంగా ప్రారంభమైందని షెఖావత్ విలేకరుల సమావేశంలో తెలిపారు. గత సంవత్సరం 10 కోట్ల మందికిపైగా త్రివర్ణ పతాకంతో సెల్ఫీలను తీసుకుని వెబ్ సైట్ లో అప్ లోడ్ చేశారని చెప్పారు.  ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 200కు పైగా సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ నెల 13న పార్లమెంటు సభ్యులు, మంత్రుల ఆధ్వర్యంలో తిరంగా బైక్ ర్యాలీ జరుగుతుందని షెఖావత్ చెప్పారు.(NSD)

-------------

**BJP-HAR GHAR TIRANGA**

దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎల్లుండి నుంచి ఈ నెల 13 వరకు అన్ని శాసనసభ నియోజకవర్గాల్లో తిరంగా యాత్రలు చేపట్టాలని భారతీయ జనతాపార్టీ నిర్ణయించింది. 12 నుంచి 14 వరకు స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించాలని, యుద్ధ స్మారకాల వద్ద పుష్పాంజలి ఘటించాలని బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి తరుణ్ ఛుగ్ ఒక ప్రకటనలో కోరారు. 14వ తేదీన అన్ని జిల్లాల్లో దేశవిభజన సంస్మరణ దినోత్సవం జరపాలని, శాంతి యాత్రలు చేయాలని కోరారు. అన్ని ఇళ్ళపైన, వాణిజ్య భవనాలపైన ఈ నెల 13 నుంచి 15 వరకు త్రివర్ణ పతాకాలు ఎగురవేయాలని తరుణ్ ఛుగ్ కోరారు.(NSD)

--------------

**HOCKEY OLYMPICS WISHES**

పారిస్ ఒలింపిక్స్ లో భారత జట్టు 52 ఏళ్ళలో మొదటిసారిగా రెండవ కాంస్య పతకం సాధించింది. స్కిప్పర్ హర్మన్ ప్రీత్ సింగ్ రెండు గోల్స్ సాధించడం, రిటైర్ అవుతున్న గోల్ కీపర్ పీ.ఆర్. శ్రీజేష్ ప్రత్యర్థుల గోల్స్ ను అడ్డుకోవడంతో స్పెయిన్ పై భారత్ 2-1 తేడాతో గెలిచి పతకం ఖరారు చేసుకుంది. మ్యూనిచ్ లో 1972 క్రీడోత్సవాల తరువాత వరసగా 2020లో టోక్యో ఒలింపిక్స్ లో ఒక పతకం, పారిస్ ఒలింపిక్స్ లో ఒక పతకం సాధించడం ఇదే మొదటిసారి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ ఖర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాకి జట్టుకు అభినందనలు తెలిపారు. నిన్న ప్రధానమంత్రి పారిస్ లో ఉన్న భారత హాకీ జట్టు సభ్యులతో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. (NSD)

--------------

**LS OLYMPICS**

పారిస్ ఒలింపిక్స్ లో జావిలిన్ త్రోలో రజతపతకం సాధించిన నీరజ్ చోప్రాను, హాకీలో కాంస్యపతకాన్ని సాధించిన హాకి జట్టును లోక్ సభ ఈరోజు అభినందించింది. ఈ చారిత్రక విజయాలు తప్పనిసరిగా యువతకు స్ఫూర్తినందిస్తాయని స్పీకర్ ఓం బిర్లా చెప్పారు. ఈరోజు క్విటిండియా వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మహాత్మాగాంధీకి, ఇతర స్వాతంత్ర్య సమరయోధులకు లోక్ సభ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించింది. కాగా, ఇటీవల మరణించిన

లోక్ సభ పూర్వ సభ్యులు ఇక్బాల్ అహ్మద్ సరద్గీ, కమల్ చౌదరీ, రమేష్ రాథోడ్ లకు లోక్ సభ స్పీకర్ సంతాపం తెలిపారు. (NSD)

--------------

**LS JAISHANKAR RUSSIA**

**రష్యా** సైన్యంలో ఇప్పటి వరకు 91 మంది భారత జాతీయులు నియమితులైనట్లు విదేశాంగమంత్రి డా.ఎస్.జైశంకర్ చెప్పారు. లోక్ సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఈరోజు ఆయన సమాధానం ఇస్తూ... వారిలో 8 మంది దురదృష్ట వశాత్తు మరణించారని, 15 మంది తొలగిపోయారని తెలిపారు. రష్యా సైన్యం నుంచి 69 మంది భారతీయులు రష్య సైన్యం నుంచి విడుదలయ్యేందుకు నిరీక్షిస్తున్నారని తెలిపారు. ఈ అంశాన్ని మనదేశం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు జైశంకర్ చెప్పారు. రష్యా విదేశాంగమంత్రి తో ఈ అంశాన్ని పలు మార్లు ప్రస్తావించానన్నారు. రష్యన్ సైన్యంలో భారత జాతీయులు ఎవరైనా ఉంటే తప్పకుండా విడుదల చేస్తామని ఆ దేశ అధ్యక్షుడు గత నెలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాస్కోలో హామీ ఇచ్చారని జైశంకర్ పేర్కొన్నారు. అనేక సందర్భాల్లో భారత జాతీయులను వేరే ఉద్యోగాల్లో నియమిస్తామని నమ్మించి సైన్యంలో చేర్చినట్లు వివరించారు. (NSD)

--------------

**PREZ-NEW ZEALAND**

రెండు రోజుల న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు అక్లాండ్ లో జరిగే పౌరసన్మాన కార్యక్రమంలో పాల్గొని, అక్కడి భారతీయులు, భారత మిత్రులతో ఇష్టాగోష్ఠి జరుపుతారు. సుమారు 3 లక్షల మంది భారతీయులు న్యూజిలాండ్ లో నివశిస్తూ భారత్ – న్యూజిలాండ్ దేశాల మధ్య వారధిలా మెలగుతున్నారు. నిన్న అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందు సమావేశంలో మాట్లాడుతూ.... ద్రౌపది ముర్ము భారత్ – న్యూజిలాండ్ దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగుపరిచేందుకు అక్లాండ్ లో కాన్సులేట్ ను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు.(NSD)

--------------

**ISRAEL-HAMAS CEASEFIRE**

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఖరారుచేసేందుకు సమయం ఇంకా వృధా చేయవద్దని ఈజిప్టు, ఖతార్, అమెరికా దేశాలు ఇజ్రాయెల్ ను, హమాస్ ను కోరాయి. యుద్ధ విరమణకు ఇక ఎటువంటి ఆలస్యం చేయవద్దని ఆగస్టు 15న దోహాలో గాని, కైరోలో గాని చర్చలు జరపాలని మూడు దేశాలు గతరాత్రి విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఇజ్రాయెల్ ను, హమాస్ ను కోరాయి. కాల్పుల విరమణ ఒప్పందం తొలిదశలో ఉందని, అమలు గురించిన వివరాలతో ఒప్పందం పూర్తయ్యే అవకాశం ఉందని ఆ ప్రకటనలో తెలిపాయి. 2023 నవంబర్ లో పూర్తయిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని తిరిగి అమలుచేయాలని ఇజ్రాయెల్, హమాస్ లకు ఈజిప్టు, దోహ, అమెరికా వారంరోజులపాటు మధ్యవర్తిత్వం నెరపాయి.(NSD)

--------------

**JAISHANKAR-MALDIVES**

విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ మాల్దీవ్స్ లో నేటి నుంచి మూడు రోజులపాటు పర్యటిస్తారు. ఉభయ దేశాల మధ్య భాగస్వామ్య పటిష్టతకు, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేందుకు నూతన అవకాశాల్ని అన్వేషించేందుకు ఈ పర్యటన దోహదపడుతుందని భావిస్తున్నారు. మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మూయిజు ఈ ఏడాది జూన్ లో భారత్ లో కొత్త మంత్రివర్గ ప్రమాణోత్సవానికి హాజరయ్యారు. (NSD)

--------------

**SISODIA BAIL-SC (early)**

ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్య విధాన అక్రమాల కేసులో సుప్రీంకోర్టు ఈరోజు బెయిల్ మంజూరు చేసింది. సిసోడియా 17 నెలలుగా కస్టడీలో ఉన్నారని, ఇప్పటికి విచారణ ప్రారంభం కాలేదని శీఘ్రవిచారన హక్కును ఆయన దీనివల్ల పొందలేకపోతున్నారని సుప్రీంకోర్టు తెలిపింది. ఈడీ, సీబీఐ రెండు సంస్థల కేసుల్లోనూ సిసోడియాకు బెయిల్ మంజూరు చేసింది. (NSD)

--------------

**PKM DP-I**
**09.08.2024**
**FUR REV. PM-QUIT INDIA**

**On the anniversary of the Quit India Movement today, Prime Minister Narendra Modi has paid homage to those who participated in this movement led by Mahatma Gandhi. In a social media post, the Prime Minister described the Quit India movement as a watershed moment in the freedom struggle. Sharing his thoughts through a video message on the occasion, Mr Modi also highlighted the movement's significant role in India's struggle for Independence from colonial rule. He emphasised that due to Quit India Movement, the country's current collective voice, advocates for a nation free from corruption, dynastic politics and appeasement.**

**Mr Modi** also changed his profile picture on his social media handles to Tricolour ahead of Independence Day. In a message, Mr. Modi encouraged people to make the Har Ghar Tiranga campaign a memorable mass movement once again. He urged them to celebrate the Tricolour by changing their profile pictures and sharing selfies on the Har Ghar Tiranga website.

**<><>PALLAVI/1007HRS**
**SHUKLA MP-II 09.08.2024**
**ISRAEL-HAMAS CEASEFIRE**

The leaders of Egypt, Qatar, and the United States have urged Israel and Hamas not to waste more time to finalise a ceasefire agreement. In a joint statement last night, the three countries urged Israel and Hamas to resume urgent discussion on August 15 in Doha or Cairo to close all remaining gaps and commence implementation of the deal without further delay. The statement noted that the ceasefire agreement is now on the table with only the details of implementation left to conclude.

Cairo, Doha, and Washington mediated a week-long truce between Israel and Hamas that ended in late November 2023, which included a swap between Palestinian prisoners and Israeli hostages, and more humanitarian aid delivery to Gaza. Yet, later mediation efforts to reach a ceasefire agreement have not been fruitful.

**MANIK/IANS/0653**
**SHUKLA MP-I**
**09.08.2024**

**SHUKLA MP-II 09.08.2024**

**HOCKEY OLYMPICS WISHES**

At Paris Olympics 2024, the Indian hockey team claimed a second successive Olympic bronze medal for the first time in 52 years. India rode on two goals by skipper Harmanpreet Singh and some brilliant saves by retiring goalkeeper PR Sreejesh to overcome Spain 2-1 and win the medal match. This is India's first back-to-back medal since the 1972 Games in Munich, following their bronze medal in the Tokyo 2020 Olympics.

President Droupadi Murmu congratulated Hockey Team for securing the bronze medal at the Paris Olympics. She said the team deserves highest praise for resurgence of Indian Hockey. President Murmu added that the Indian hockey team's consistency, skills, cohesion and fighting spirit will inspire India's youth.

Vice-President Jagdeep Dhankhar also extended heartiest greetings to the Indian hockey contingent for their historic victory. He said the Indian hockey players have made the India proud on the world stage. Vice-President Dhankhar wished the team continued success in all their future endeavours.

Prime Minister Narendra Modi yesterday spoke to members of the medal-winning Indian men's hockey team over the phone in Paris and congratulated the players for their courageous performance against Spain. He appreciated the Indian hockey team's fighting spirit after losing a nerve-wracking clash to Germany in the semifinals.

Speaking to the players on the phone, PM Modi referred to the Indian team's captain Harmanpreet Singh as the "Sarpanch" of the team. PM Modi appreciated Harmanpreet and said that under his leadership and due to the efforts of all teammates, India has emerged victorious again. PM Modi expressed confidence that Indian hockey will revive the golden period of the sport.

**MANIK/IANS/NET/0631**

**SHUKLA::HK MP-II**

**09.08.2024**

**PREZ-NEW ZEALAND**

President Droupadi Murmu who is on a two day state visit to New Zealand will interact with the Indian diaspora and Friends of India at a community reception in Auckland, today. Indian diaspora in New Zealand is 3 lakh strong and is well integrated into New Zealand society functioning as

a living bridge between the two countries. Speaking at the State Banquet yesterday, President Murmu announced that Indian will be opening a consulate in Auckland to further enhance the diplomatic outreach.

**SRI SAI VEMPATI/NEW ZEALAND/MAIL/0545**

**SHUKLA MP-I 09.08.2024**

**HAR GHAR TIRANGA**

The Har Ghar Tiranga campaign will be celebrated across the country from 9th to 15th August to bolster a sense of patriotism within citizens. Addressing a press conference in New Delhi, Culture and Tourism Minister Gajendra Singh Shekhawat urged people to hoist Tiranga at their homes and take a selfie with the Tiranga and upload it on the Har Ghar Tiranga website. He said, the Har Ghar Tiranga campaign was started in 2022 under the aegis of Azadi Ka Amrit Mahotsav. Mr Shekhawat said, last year more than ten crore people uploaded their selfie with Tiranga. He added that more than two hundred cultural programme will be organised across the country. The Minister said, Tiranga Bike Rally with Members of Parliament and Minister will be organised on 13th August.

**(Byte - Gajendra Singh Shekhawat)**

**CB/DIPENDRA/0505**

**SHUKLA MP-I 09.08.2024**

**JAISHANKAR-MALDIVES**

External Affairs Minister S Jaishankar will be on a three-day official visit to Maldives beginning today. The visit aims to strengthen the close partnership between the two countries and explore new opportunities to enhance bilateral relationship further. The visit follows the recent visit of the President of Maldives Mohamed Muizzu to India for the swearing-in ceremony of the new Cabinet and Council of Ministers in June this year. The Maldives, a key maritime neighbour to India, holds a strategic position in the Indian Ocean and has long been considered an essential partner in India’s 'Neighbourhood First' policy and its 'SAGAR' vision-Security and Growth for All in the Region. Dr Jaishankar’s trip is expected to focus on enhancing this partnership, exploring new avenues for cooperation, and addressing concerns that have surfaced in the past year.

**CB/NET/0358**

**PKM DP-1**

**09.08.2024**

**BJP-HAR GHAR TIRANGA**

As a part of its Nationwide Campaign Har Ghar Tiranga, Bhartiya Janta party will hold Tiranga Yatra events in every assembly constituency from 11th to 13th of August. In a statement, BJP National General Secretary Tarun Chugh informed that floral tributes and garlands will be presented to freedom fighters and war memorials nationwide from 12th to 14th of August. He said that on 14th of August, Partition Remembrance Day will be observed in all districts, including a silent march. Mr Chugh added that the Tiranga will be displayed at all homes and businesses, turning the entire country into a sea of saffron, white, and green from 13th to 15th of August. He said, all party officials, leaders, and public representatives will take part in Independence Day events.

**<><>PALLAVI/1102 HRS**

**PKM : SAPNA DPP 09.08.2024**

**LS OLYMPICS**

Lok Sabha today congratulated Neeraj Chopra for clinching the Silver medal in javelin throw and the Indian Hockey team for bagging the Bronze medal in Paris Olympics. Lok Sabha Speaker Om Birla said these historic wins will definitely inspire the youth.

The House also paid tributes to Mahatma Gandhi and freedom fighters on the occasion of anniversary of Quit India Movement. The Lok Sabha Speaker also made an obituary reference to the passing away of former Lok Sabha members Iqbal Ahmed Saradgi, Kamal Chaudhry and Ramesh Rathod.

**<><>PARLIAMENT TEAM/1131 HRS**

**PKM DP-1**

**09.08.2024**

**SISODIA BAIL-SC (early)**

The supreme court today granted bail to Aam Admi Party leader Manish Sisodia in the excise policy irregularities case. The Supreme Court said that Sisodia was in custody for 17 months and trial had not yet commenced, this deprives his right to speedy trial. Court granted bail on both ED and CBI cases. <<<>>>

**TRIPTI/ NET/ 1115**

**PKM : SAPNA DPP**
**09.08.2024**
**LS JAISHANKAR RUSSIA**

External Affairs Minister, Dr S Jaishankar today said there are 91 cases so far of Indian nationals who were recruited into the Russian Army. Replying to supplementaries during the Question Hour in Lok Sabha, Dr Jaishankar said eight of them have unfortunately passed away and fourteen of them have been discharged. He informed that 69 Indian citizens are awaiting release from the Russian army. The Minister stressed that India takes this issue very seriously. He said that he has raised the issue numerous times with the Russian Foreign Minister. He further stated that when Prime Minister Narendra Modi was in Moscow last month, Mr Modi got the Russian President's assurance that any Indian national who is in the service of the Russian army, will be discharged and released. Dr Jaishankar said the problem is that the Russian authorities maintain that these Indian nationals entered into contracts for service with the Russian army. He however pointed out that in many cases, there are reasons to indicate that the Indian nationals were misled and told that they were going for some other job and then deployed to the Russian army.

On action taken regarding the matter, the Minister informed that the CBI has registered a criminal case against 19 individuals and entities. He said sufficient evidence has surfaced against ten human traffickers. During the investigation, two accused were arrested in April and two more were arrested in May. All the four accused are in judicial custody.

On people being misled to work in South East Asia on cyber scams, Dr Jaishankar said the Indian government has taken it up with all the concerned governments at the political level. So far, 650 Indian nationals have been repatriated from Cambodia, 450 from Myanmar and 548 from Laos. He said this is an issue for which the government is very vigilant.

**<><>PARLIAMENT/1157 HRS**

------------